18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 6 డిసెంబర్ 2024 | పేజీలు 9

# భక్తుల మనోరథాన్ని అధిరోహించిన సిరుల తల్లి

## వైభవంగా రథోత్సవం... భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు





**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన గురువారం ఉదయం రథోత్సవం కన్నులపండుగగా జరిగింది. ఉదయం 8గంటలకు రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తులకోరికలు సిద్ధిస్తాయని విశ్వాసం. రథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన పాలకడలి గారాలపట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది. రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12గంటల నుండి రథమండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, ఈవో జె.శ్యామల రావు, జేఈవో వీర బ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజీ, సిఈ సత్యనారాయణ, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# గంజాయి విక్రయిస్తున్న ముఠాలు అరెస్ట్

**17 మందిని అరెస్టు చేసి 32 కేజీలు గంజాయి స్వాధీనం**

**గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు**

**తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పోలీసు సబ్ డివిజన్‌లో నిషేదిత గంజాయి అక్రమ రవాణాకు పాల్పడి. ప్రజలకు అమ్మకాలు జరిపే 17 మందిని అరెస్టు చేయడం జరిగింది. అని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు తెలిపా రు. సందర్భంగా వారు మాట్లాడుతూ 32 కేజీలు గంజాయి. 4 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందని శ్రీకాళహస్తి వన్‌టౌన్, టుటౌన్, తోట్టెంబెడు పోలీసులు తెలిపారు. వారిపై పాత గంజాయి కేసులు ఉన్న వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం శ్రీకాళహస్తి సబ్ డివిజన్ శ్రీకాళహస్తి వన్ టౌన్. టూటౌన్. తొట్టెంబెడు పోలీస్ స్టేషన్ల పరిధిలో నిషేదిత గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన ముద్దాయిలు అరెస్ట్ గురించి వివరాలను వెల్లడిం చారు. డిసెంబర్ 4న శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో రైల్వే స్టేషన్ సమీపాన గల బృందమ్మ కాలనీ ప్రక్కన వున్న ఖాళీ ప్లాట్స్ వద్ద, శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో రాజీవ్‌నగర్ కాలనీ వద్దగల పనసకోన మండపం వద్ద, తొట్టెంబెడు పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దకనపర్తి గ్రామం వద్ద ఉన్న స్వర్ణముఖి బ్రిడ్జి క్రింద మొత్తం 17మంది ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.

**కేసులు వివరాలు...** ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు ఆదేశాల మేరకు శాంతి భద్రతల అదనపు ఎస్పీ రవి మనోహర చారి పర్య వేక్షణలో శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహ మూర్తి వారి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి వన్‌టౌన్, టూటౌన్ రూరల్, బి.యన్ కండ్రిగ సిఐలు వారి సిబ్బందితో పాటు మూడు బృందాలుగా పంపి నిషేదిత గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే 17 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 32 కేజీలు గంజాయి, 4సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిషేదిత గంజా అరకు. పాడేరు నుండి తిరుపతి జిల్లా మీదుగా రవాణా చేస్తున్నారు. ఇప్పటికే తిరుపతి జిల్లాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గంజా టాస్క్ ఫోర్సు బృందాలు జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్, బస్టాండ్‌లలో విస్తృ తంగా తనిఖీలు చేపడుతున్నారు. గంజా అనేది పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళలకు తిరుపతి మార్గంలో రవాణా చేస్తున్నారు. ఇప్పటికే గంజా ను రవాణా చేసే వారిపై, అమ్మేవారిపై కూడా కఠిన చర్యలు



మిగతా 2లో

# చెరువును తలపిస్తున్న పంటపొలాలు

**వర్షం ఆగినా.. పంట పొలాల్లో తగ్గని ముంపు**

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకోలు**



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొన్ని గ్రామాలలో వరిపంట ఇప్పటికీ వరద ముంపులోనే ఉంది. మండల పరిధిలోని వెండ్లూరు పాడు, వేనాడు, ఇరకం గ్రామా లలో ఇప్పటివరకు పంట పొలాలు మునకలేనే ఉన్నాయి. ఈ పొలాలు మోకాటి లోతు నీళ్లల్లో ఇప్పటికీ చెరువును తలపిస్తున్నాయి. మండల వ్యవసాయ అధికారి కిరణ్ ప్రతిరోజు ముంపు ప్రాంతాలను సందర్శించి పంటనష్టం వివరాలు సేకరిస్తున్నారు. మండల పరిధిలోని కాలంగినది, పాముల కాలువ, కరిపేటి కాలువ సమీపంలోని పొలాలు కూడా ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. ఏఓ కిరణ్‌ని నేటి దినపత్రిక సూర్య విలేకరి వివరణ కోరగా వ్యవసాయాధికారి కిరణ్ స్పందించి మండలంలో గురువారం నాటికి 200 హెక్టార్లు వరి పంట నీటమునకలోనే ఉందని, ఈ నీటిమునకలో ఉన్న గ్రామాలలోని రైతుల పంట పొలాలను ప్రతిరోజు సందర్శించి రైతుల వివరాలు అడిగి తెలుసుకునిపై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నా మని తెలిపారు.

ఈ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం మరల విత్తనాలు ఉచితంగా అందజేస్తుందని, పంటలను పూర్తిగా కోల్పోయిన రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని ముఖ్యంగా వేనాడు, ఇరకం దీవులలో పంట నష్టం ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు.

# జీతాలు రాక ఉద్యోగులుకు తీరని తిప్పలు

**రెండు నెలలు పూర్తయిన అందని జీతాలు**
**అయోమయ పరిస్థితిలో భార్య పుస్తెలు తాకట్టు పెట్టి జీవనం సాగిస్తున్న ఉద్యోగులు**



4లో



4లో

# క్రీడాకారుల ప్రోత్సాహానికే స్పోర్ట్స్ కాంప్లెక్స్

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**
**మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**
**మానసిక, శారీరక దృఢత్వం కోసం క్రీడల వైపు ఆసక్తి చూపాలి : శాప్ చైర్మన్ రవి నాయుడు**

## భక్తిశ్రద్ధలతో అమృత మృత్యుంజయ లింగ ప్రతిష్టాపన

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలోని ఓబనపల్లిలో వెలసిన వీరభద్రస్వామి ఆలయంలో అమృత మృత్యుంజయ లింగ ప్రతిష్టాపన మహోత్సవాన్ని గురువారం ఉదయం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఓబనపల్లి వీరభద్ర స్వామి జంగమ ఆలయ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు హాజరయ్యారు. ఈక్రమంలో వేద పండితులు, రిత్వికుల మంత్రోచ్చారణల నడుమ



శాస్త్రోక్తంగా అమృత మృత్యుంజయ లింగ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో గణపతి హోమాన్ని చేపట్టారు. లింగ ప్రతిష్టాపన మహోత్సవం గ్రామానికి చెందిన భక్తులు సెల్వం, జ్యోతి, అనిత, ఉమాపతి, సౌందర్య, బాబు, నలిని సౌజన్యంతో నిర్వహించారు. అనంతరం లింగ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయడంతో పాటు మధ్యాహ్నం అన్నదానం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గోపి, కార్యదర్శి రెడ్డప్ప, కోశాధికారి సతీష్‌తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం కావాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న రెవిన్యూ సదస్సులలో భూ సమస్యలు పరిష్కారం కావాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథరెడ్డి అధికారులకు సూచించారు. పట్టణంలోని తన కార్యాలయంలో గురువారం సాయంత్రం రెవిన్యూ అధికారులతో ఆయన సమావేశ



మయ్యారు. పలమనేరు నియోజకవర్గంలో రెవిన్యూ సదస్సులను దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా గుర్తించే సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రధానంగా పలమనేరు పట్టణంలోని గంటావురు,గడ్డురు కాలనీలలో అక్రమ పట్టాల అంశంపై జరుగుతున్న విచారణ వేగవంతం కావాలని, ఖాళీ స్థలాలను గుర్తించినట్లయితే అర్హులైన పేదలకు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇక చౌక దుకాణాల పునర్వ్యభజన ప్రక్రియపై చర్చించారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈ.డీ, డి.ఆర్.డి.ఏ ఇంచార్జ్ పీ.డీ శ్రీదేవి, పలమనేరు ఆర్డివో భవాని, తహసీల్దార్ ఇన్బనాథన్, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు పేరెంట్ టీచర్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలి

### డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఈనెల డిసెంబర్ 7వ తేదీన జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారు సద్వినియోగం చేసుకునేలా, ఫలవంతంగా సమావేశాలు నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. గురువారం రాత్రి జిల్లాలోని విద్యా శాఖ అధికారు లు, సమగ్ర శిక్ష అధికారులు, హెచ్ఎం లతో పేరెంట్ టీచర్ సమావేశాల సన్నద్ధత పై కలెక్టర్ వర్చువల్ విధానంలో సమీక్ష చేసి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో డిసెంబర్ ఏడో తారీఖున అన్ని ప్రభుత్వ



పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ మెగా కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ మరియు అన్ని గురుకుల పాఠశాలలో ఈ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ అనేది పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థికి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డును తయారుచేసి అందించే ప్రక్రియ జాగ్రత్తగా చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఆట పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించాలని, పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ అయిన తర్వాత ప్రభుత్వ మెనూ ప్రకారమే మిడ్ డే మీల్స్ ద్వారా మంచి పండగ వాతావరణంలో ఆ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీవోలు తదితరులు అక్కడే భోజనాలు చేయాల్సి ఉంటుందని, మొత్తం కార్యక్రమ ప్రక్రియను ఒక డాక్యుమెంటేషన్ రూపంలో తయారుచేసి రాబోవు కాలంలో జరుగు పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్‌కి ఉప యోగపడేలా భద్రపరచాలన్నారు. ఈ వర్చువల్ సమావేశంలో డిఆర్ఓ నరసింహులు, జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్, ఎంఈఓ లు, పాఠశాలల హెచ్ఎంలు, సమగ్ర శిక్ష, తదితర అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ చైర్మన్

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండలంలోని ముల్లూరు కృష్ణాపురం గ్రామ సచివాలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఏ వాసు సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న పలు సేవలు, అగ్రికల్చర్, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం పలు రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం జడ్పిటీసి శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ మోహన్, లోకనాథ్ రెడ్డి,రమేష్ పలువురు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న ముఠాలు అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంటున్నాము. పాత నేరస్తులపై కూడా నిఘా ఉంచి గంజా కేసులు ఉన్నవారిపై పీడీయాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిషేదిత గంజాయి అక్రమ రవాణా ను ఎట్టి పరిస్థితులలో కూడా ఉపేక్షించేది లేదు, ఇప్పటికే ప్రత్యేక బృందాలు జిల్లా వ్యాప్తంగా చురుకుగా పనిచేస్తున్నారు. తిరుపతి జిల్లా గంజాయి రహిత జిల్లాగా మార్చడమే ముఖ్య ఉద్దేశం. ప్రజలకు నిషేధిత గంజాయిపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు.

**అరెస్ట్ అయిన ముద్దాయిలు...** శ్రీకాళహస్తి. వేంకటగిరి. పాడేరు జిల్లా 01ని అరెస్ట్ చేయడం జరిగింది. వీరంతా బయటనుండి తీసుకువచ్చి ఇక్కడ విక్రయించేవారు. ఈ కేసులు చేదనలో విశేష ప్రతిభ కనబరిచిన శ్రీకాళహస్తి డియస్పి నరసింహమూర్తి, శ్రీకాళహస్తి ఒకటవ



పట్టణ సిఐ డి.గోపి. శ్రీకాళహస్తి రెండవ పట్టణ సిఐ సి.వెంకటేష్. శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ యం.రవినాయక్. బి.యన్ కండ్రిగ సర్కిల్ సిఐ యం.తిమ్మయ్య, ఎస్ఐ యల్.సుధాకర్ రెడ్డి. సిబ్బంది జే.హేమాద్రి. శంకరయ్య. పి.ప్రసాద్. కే.బాలకృష్ణ. గంగాదరమ్. భరత్. హరీష్, నాగభూషణం, బాబు, నరేష్. ప్రవీణ్‌ల ను తిరుపతి జిల్లా యల్.సుబ్బరాయుడు అభినందించారు.

## సమాజ మార్పులో విద్యార్థుల పాత్ర కీలకం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**గుడిపల్లి మేజర్ న్యూస్:** సమాజ మార్పులో విద్యార్థుల పాత్ర కీలకం అని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం గుడిపల్లి మండల పరిధిలోని శెట్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో మార్పు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనని సమాజంలో మార్పు రావాలంటే విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా విద్యను అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మీ విద్యాభ్యాసం పూర్తి అయ్యే సమయానికి కుప్పంలో అనేక పరిశ్రమలు వస్తాయని మీ ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశాలు ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, శెట్టిపల్లి సర్పంచ్ రిట ఎల్లప్ప, మాజీ ఎంపీపీ జి.ఎం రాజు, టిడిపి, జనసేన నేతలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాల మహాగర్జన ను జయప్రదం చేయండి

### డాక్టర్ ఉప్పులేటి దేవిప్రసాద్

**గూడూరు, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు నిర్ణయం మాలలకు విషధాకరమైన వార్త అని ఇందుకు నిరసనగా డిసెంబర్15వ తేదీన గుంటూరులో హలో మాల,చెలో గుంటూరు మాల మహాగర్జన సభను వియవంతం చేయాలని డాక్టర్ ఉప్పులేటి దేవీప్రసాద్ కోరారు. గురువారం ఎన్‌జిఓ హోంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004 ఒకసారి వర్గీకరణ చేయగా, సుప్రీం కోర్టులో వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని, అప్పట్లో మాలలు అనేకమంది ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయారున్నారు. 1200 కులాలు కలిపి షెడ్యూల్ కులం అని డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిస్తే, అలాంటి కులాలు వేరు చేయడానికి మీరెవరన్నారు. సుప్రీంకోర్టు అసంపూర్ణమైన తీర్పు సుప్రీంకోర్టు ఇచ్చిందన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా మాత్రమే వర్గీకరణ చెయ్యాలన్నారు. మందా కృష్ణ మాదిగ మందబుద్ధితో ఇక్కడ వర్గీకరణ చిచ్చు పెడుతున్నాడని ఆరోపించారు, కులగణన జరగకుండా వర్గీకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడైనా మాల సంఘాలతో సమీక్షించారా ఇప్పుడు ఎందుకు కమిషన్ వేశారని ప్రశ్నించారు, కులగణన చేయండి, ఆర్థిక వివరాలు సేకరించిన తర్వాతనే వర్గికరణ చెయ్యాలని అలా కాకుండా ప్రాణత్యాగైనా వెనుకాడమన్నారు. మాలల బలం గుంటూరులో జరిగే మాల మహా గర్జనలో ఈ ప్రభుత్వానికి చూపిస్తామని, రాష్ట్రంలోని మలాలందరు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాగర్జన సభను జయప్రదం చేయాల న్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగ సంఘం అధ్యక్షులు తుళ్ళిబిల్లి అశోక్ బాబు, దాసరి సుందరం, గూడూరు డివిజన్ జెఎసి అధ్యక్షులు మీజురు మాధవ్, జెఎసి సభ్యులు గిద్దలూరు రఘు,దాసరి అశోక్(ఎల్ ఎల్ బి),జెఎసి సభ్యులు బళ్ల హరి, నెల్లూరు జిల్లా ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షులు కర్లపూడి వెంకటరమణయ్య, కేశవ,పాల మల్లికార్జున, దార్ల ఏడుకొండలు, శివప్రసాద్, మురళీకృష్ణ పాల్గొన్నారు.



## కాకినాడ పోర్టు అరబిందో పరం

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కాకినాడ పోర్టు అరబిందో వరం చేసిన జగన్ పై చర్యలు చేపట్టాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ తెలిపారు. గురువారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ మాట్లాడుతు ప్రజల ఆస్తులకు రక్షణ యుండాలంటే కాకినాడ పోర్టు ఆస్తుల కబ్జా పై ప్రజలలో చైతన్యం రావాలని ఇందుకు సంబంధించి అక్రమాలకు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చర్యలపై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ తెలిపారు. పోలీస్ బలగాన్ని అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగం చేస్తూ రాష్ట్ర స్థాయిలో మాఫియా పాలన ఏ స్థాయిలో చేసారో దీనికి మచ్చుతునకగా కాకినాడ పోర్ట్ ప్రధాన నిదర్శనం అని, అనుకూలమైన ఆడిట్ సంస్థలతో ఆడిట్ చేయించి రూ.994 కోట్లు పన్ను ఎగ్గొట్టినట్లు ఆడిట్ రిపోర్ట్ తయారు చేయించి దాన్ని అడ్డం పెట్టుకొని విజయసాయి రెడ్డి ద్వారా వైవీ సుబ్బా రెడ్డి కుమారుడు విక్రాంతిరెడ్డి తో జగన్ మాటగా కేవీ రావును బెదిరించి తమ మాట వినకపోతే జైలు తప్పదని బెదిరించి తన 46శాతం వాటాను, అదే విధంగా జియంఆర్‌కు యున్న 51 శాతం వాటా బదిలీ చేయకపోతే భోగాపురం కాంట్రాక్టు ను రద్దు చేస్తామని బెదిరించి ఆ మొత్తము 6 వేల కోట్ల రూపాయల విలువ చేసే వాటాలను కేవలం కేవలం రూ.506 కోట్లకే విజయసాయి రెడ్డి అల్లుడుకు చెందిన అరబిందో పేరుపై జగన్ మాఫియా రాయించుకున్నారని, కాకినాడ పోర్టు అరబిందో పరం అయ్యాక అంతకు మునుపు రూ.994 కోట్లు పన్నులు ఎగ్గొట్టారన్న ఆడిట్ సంస్థలతోనే పన్ను ఎగవేత రూ.9కోట్లేనని తిరగ రాయించారని, కాకినాడ పోర్టుపై వీళ్ల మాఫియా కన్ను పడ్డాకే రూ . 48 వేల కోట్ల విలువైన పేదల బియ్యం అక్రమ రవాణా జరిగినదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ వ్యవహారం పై దర్యాప్తు ప్రారంభించడంతో కెవి రావు ఆ మాఫియా బెదిరించి తన వాటాలను లాక్కోవడం వ్యవహారం పై పిర్యాదు చేయడం ఆ పిర్యాదు పై సీఐడీ కేసు నమోదు చేయడాన్ని ప్రజలు హర్షిస్తున్నారు.



## నేటి నుండి రెవెన్యూ సదస్సులు: తహసీల్దార్

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో నేటి నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసిల్దార్ ఐవి ప్రసాద్ ఓ ప్రకటనలో తెలియజేశారు.రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల షెడ్యూల్‌ను విడుదల చేసి భూ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపిన తహసిల్దార్ ప్రసాద్ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## చంద్రబాబు నాయుడుతో రెడ్డివారి గురవారెడ్డి భేటీ

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేత రెడ్డి వారి గురవారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. తెలుగు దేశం పార్టీ నాయకులుపై ఉన్న అక్రమ కేసులు కార్యకర్తలకు రావలసిన పెండింగ్ బిల్లుల అంశాలపై సమగ్ర నివేదిక అందజేయడం జరిగింది. తంబళ్లపల్లి నియోజకవర్గం పరిస్థితులను వివరించడం జరిగింది. ప్రతిపక్షంలో ఐదు సంవత్సరాలు పాటు కష్టపడ్డా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



## రాష్ట్ర స్థాయి త్రో బాల్‌కు ఐదుగురు విద్యార్థులు

కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం మండలంలోని టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి త్రో బాల్ క్రీడా పోటీలకు ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం అభినంద నీయమని ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపికనిమిత్తం జరిగిన పోటీలల్లో టి.సదుమూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిత్యశ్రీ, అనూష, దివ్య, శ్రీనివాసులు, బబ్లులు అండర్17 విభాగంలో త్రో బాల్ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు పద్మనాభరాజు, ఫిజికల్ డైరెక్టర్ ప్రకాశ్, ఉపాధ్యాయులు అభినందించారు.



## భూసార పరీక్ష ద్వారానే ఎరువులు వాడాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రైతులు భూసార పరీక్షలు జరిపించుకొని ఎరువుల వాడకాన్ని కొనసాగించాలని జిల్లా డిఆర్‌సి ఏడిఏ నాగపద్మిని, డిఆర్సి ఏవో లక్ష్మీ ప్రసన్నలు సూచించారు. గురువారం ప్రపంచ నేల దినోత్సవం నుపురస్కరించుకొని మండ లంలోని తిరుమలయ్య పల్లి, కొమరగుంట, ఆళ్ళమడుగు సచివాలయం పరిధిలోని రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులందరూ భూసార పరీక్షలు జరిపించుకోవాలన్నారు. 2024 ఖరీఫ్ సీజన్ నందు తీసిన మట్టి నమూనా పరీక్షా ఫలితాలను రైతులకు అందజేశారు. రైతులు విచక్షణారహితంగా ఎరువుల వాడకాన్ని వినియోగించరాదని, ఎరువుల వాడకాన్ని తగ్గించి నేల ఆరోగ్యం కాపాడాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం మండల వ్యవసాయ అధికారి వనిత, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



## అన్యమత గుర్తు, పేరు కలిగిన వస్తువును విక్రయించిన దుకాణం తాత్కాలికంగా సీజ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కి చెందిన శ్రీధర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇవాళ ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం సిఆర్ఓ కార్యాలయంకు ఎదురుగా ఉన్న ఎస్ఎన్‌సి షెడ్‌లో షాప్ నెంబర్ మూడులో తమ పిల్లవాడు కోసం ఒక స్టీల్ కడియంను కొనుగోలు చేశాడు. అయితే రూంకి వచ్చి చూస్తే ఆ స్టీల్ కడియం మీద అన్యమత పేరు, గుర్తు కలిగి ఉండడం చూసి భక్తుడు షాక్ గురయ్యాడు. పవిత్ర క్షేత్రంలో అన్యమతానికి చెందిన వస్తువులు విక్రయంపై ఆందోళన చెందిన సదురు భక్తుడు టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వద్దకు వచ్చి ఆయన దృష్టికి విష యాన్ని తీసుకెళ్లారు. వెంటనే సంభందిత అధికారులను దుకాణం వద్దకు వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. దీంతో దుకాణం వద్దకు భక్తుడితో సహా వెళ్లిన టిటిడి ఎస్టేట్, టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ అధికారులు షాప్‌ను తాత్కాలికంగా మూసివేసి విచార ణకు ఆదేశించారు.



## సచివాలయం తనిఖీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:**

మండలంలోని లింగాపురం గ్రామ సచి వాలయాన్ని పెద్దపంజాణి మండల పరిషత్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ గురువారం తనిఖీ చేశారు. సిబ్బందికి సమ యపాలన పాటించాలని, ప్రభుత్వం ఆదేశించిన మేరకు అన్ని సర్వేలు పూర్తి చేయాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు.



# ఏనుగుల కట్టడికి విద్యార్థినీ వినూత్న ఆలోచన

### విద్యార్థినిని అభినందించిందిన ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పడమటి ప్రాంతంలో ఏనుగుల దాడులతో పంట,ప్రాణనష్టాన్ని ఓచిన్న పరికరం ఏర్పాటుతో నివారించేందుకు వీలుంటుందని ఓ విద్యార్థిని వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. పలమనేరు మున్సిపల్‌పరిధిలోని గొబ్బిళ్ళ కోటూరు గ్రామానికి చెందిన నాగరాజు, సుధాల కుమార్తె రజిని ఈ ప్రయోగా త్మక పరికరం యొక్క పనితీరుపై పలమనేరు శాసనసభ్యులు అమర నాథ రెడ్డిని గురువారం కలసి వివరించారు. వేము ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ట్రిపుల్‌ఈ చదువుతున్న రజినికి ఈ ప్రాంతంలో నిరంత రం జరుగుతున్న ఏనుగుల దాడులను ఎందుకు అరికట్టలేమనే ఆలో చన మొదలైంది. దీంతో ఏనుగులు ఎక్కువ భయందోళన చెందే అంశాలపై దృష్టి సాధించింది. ఆ దిశగా ఓ వినూత్న పరికరం ఏర్పా టుతో ప్రయోజనం ఉంటుందని ప్రాజెక్టును రూపొందించి మ్మెల్యేకు వివరించింది. ప్రధానంగా ఏనుగులు తేనేటీగలు, అగ్గితో పాటు క్రూరమృగాలైన పులి, సింహం లాంటి శబ్దాలకు భయపడుతాయన్న విషయం గ్రహించి లేజర్ ట్రిపుల్ టెక్నీక్ (త్రీడి బొమ్మల ప్రదర్శన) ప్రయోగం ద్వారా ఏనుగులను దారి మళ్ళించేందుకు వీలుంటుందని ఆ విద్యార్థినీ వివరించింది. అతి తక్కువ ఖర్చుతో కెమెరాలాంటి పరికరాన్ని రైతులు తమ పోలాలల్లో ఏర్పాటు చేసుకుంటే ఏనుగుల దాడులను దాదాపుగా నివారించేందుకు వీలుంటుంది. ఈ పరికరం ఏర్పాటుతో తేనెటీగలు, క్రూరమృగాలు తిరుగుతున్న శబ్దాలతో కూడి న దృశ్యాలు ఏనుగులకు కనిపించడం జరుగుతుంది. మరోవైపు ఆ పరికరం రైతుల సెల్‌ఫోన్‌లకు అనుసంధానం చేయడం ద్వారా అందులోని ప్రత్యేక సెన్సార్లు ఏనుగులు పొలాల్లోకి ప్రవేశించగానే మెసేజ్ అలెర్ట్ సైతం వచ్చే వీలుంటుంది. కాబట్టి దీనిని అమలు చేస్తే పంట, ప్రాణ నష్టాలను అరికట్టేందుకు వీలుంటుందని ఆ విద్యార్థిని ఎమ్మెల్యే వివరించింది. దీంతో ఆ విద్యార్థినిని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి అభినందించి, ఫారెస్ట్ అధికారులకు ఫోన్ ద్వారా విద్యార్థి ఆలోచనను డిఎఫ్ఓ భవానికి వివరించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆచరణ చేసేందుకు వీలుంటే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యారినీతో పాటు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడ్, పలమనేరు ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి అందిస్తామని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం రామకుప్పం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తాగునీటి ట్యాంక్ మరమ్మతుల పనులను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చేపట్టడం జరుగుతుంద న్నారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో గోకులం షెడ్లను కేటాయించడం జరిగిందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో కుప్పం నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా చేయడమే తమ లక్ష్యం అన్నారు. ప్రజలకు ఏ కార్యక్రమం చేపడితే మంచి జరుగుతుందో వాటిని నాయకులు గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని శాఖలతో పాటు నా శాఖను దోచేశారు

### శాప్ చైర్మన్ రవి నాయుడు మండి పాటు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా.. నా శాఖ శాప్‌ను కూడా "ఆడుదాం




ఆంధ్ర" లాంటి క్రీడా కార్యక్రమాల ముసుగులో ఏపీలో అన్ని శాఖలను దోచేసి,నేడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ ఫీజు రియంబర్స్మెంట్, విద్యుత్తు చార్జీల పెంపుపై కూటమి ప్రభుత్వంపై పోరుబాట పడతానని బుధవారం జగన్ మీడియా ముందు మాట్లాడిన అసత్యపు మాటలను ప్రశ్నిస్తూ తెలుగు యువత నేత, శాప్ చైర్మన్ రవి నాయుడు విద్యార్థి నాయకులతో కలిసి ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడియా ముందు రవి మాట్లాడుతూ ఐదేళ్లు వైసీపీ పాలనలో ఏ సీఎం దోచు కోనంతగా రాష్ట్రాన్ని జగన్ దోచేశారని ఆరోపణలు చేశారు. వైకాపా పాలనలో కరోనా సమయం లో ఆన్లైన్ పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చిన విద్యాసంస్థలకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం జగమెరిగిన సత్యమని జగన్ పై నిప్పులు చెరిగారు.ఫ్యాన్ పార్టీ పాలనలో విద్యా దీవెన,వసతి దీవెన,స్కాలర్షిప్లు లాంటి వాటిని జగన్ నీరుగార్చారని, దీనిపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పి జగన్ పోరుబాట పట్టాలని సాప్ చైర్మన్ రవినాయుడు సవాల్ విసిరారు.

# మూఢనమ్మకాలపై జేవీవీ అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్:** బాలాజీ జూనియర్ కాలేజిలో విద్యార్థినీ, విద్యార్థులకు మూఢనమ్మకాలపై పరీక్ష నిర్వహించి అవగాహన కల్పిం చారు. గురువారం ఉదయం ఆర్ఆర్ జనరల్ మర్చంట్ ప్రభాకర్ రెడ్డి దాతృత్వంలో విద్యార్థినీ, విద్యార్థులకు జ్ఞాపికలు, బహుమతులు ఇవ్వడం జరిగింది. జేవీవీ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ మరియు కళాశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా మదనపల్లిలో ఉన్నత చదువులు చదివి సంఘంలో పేరు ప్రతిష్టలు ఇద్దరు దంపతులు మూఢ నమ్మకాలతో తమ పిల్లలను మళ్లీ పుడతారు అంటూ కొట్టి కిరాతకంగా చంపిన సంఘటన అత్యంత విచారకరమని, మూఢనమ్మకాలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. నేడు ఒకేసారి 110ఉపగ్రహాలను కక్షలోకి పంపే కాలం లో మనం ఉంటే ఇంకా మూఢనమ్మకాలను ఆచరించడం సరి కాద న్నారు. జనవిజ్ఞాన వేదిక మూఢనమ్మకాల మీద పరీక్షలు నిర్వహిస్తూ మీలో చైతన్యాన్ని నింపుతూ రాబోయే భవిష్యత్ తరాలకి మీరు వారధి గా ఉండాలని మీ ద్వారా మీ చుట్టుపక్కల మూఢనమ్మకాలపై అవ గాహన కల్పించి ఒక మంచి సమాజం నిర్మించేందుకు మీరంతా దోహదపడాలని కోరారు. మంచి సమాజం కోసంకష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకొని ఉన్నతమైనటువంటి ఆశయాలతో జీవిస్తూ మూఢనమ్మకాలు లేని సమాజం నిర్మించాలని జనవిజ్ఞాన వేదిక అభి లాష అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, చెంచునారాయణ, మామడూరు రాధయ్య, ప్రభాకర్, బాలాజీ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## 27 నుంచి మహతిలో జాతీయ నాటక నృత్య పోటీలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సుబ్బరాజు నాట్య కళాపరిషత్ 63వ వార్షిత్సవం సందర్భంగా ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు మహతి కళాక్షేత్రంలో జాతీయ స్థాయి నాటక, నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు సుబ్బరాజు నాట్య కళా పరిషత్ అధ్యక్షుడు కోనేటి సుబ్బరాజు తెలిపారు. ఈమేరకు గురువారం ఎమ్మెల్యే ఇంటి వద్ద ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులుచే జాతీయ స్థాయి నాటక, నృత్య పోటీల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సాంప్రదాయ నాటక, నృత్య పోటీలను చేపట్టడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే నాటకాలు, నృత్యాలను దేశ వ్యాప్తంగా కళాకారులచే ప్రదర్శించే నాటక, నృత్యాలను తిలకించి మరింత ప్రోత్సహించాలని కోరారు. అలాగే గత నాలుగు ఏళ్లుగా నిలిచి పోయిన ఎస్వీ: నార్యు కళాపరిషత్ జాతీమ స్థాయి నాటక పోటీలను టీటీడీ ఆధ్వర్యంలో త్వరలో గారుడ అవార్డ్ పోటీలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు నాట్య కళాపరిషత్ కార్యదర్శి డి.గోపాలరావు, సంయుక్త కార్యదర్శులు జింక నారాయణస్వామి, మేకల గంగయ్య పాల్గొన్నారు.

## 7న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహణ

- తల్లిదండ్రుల నుండి సలహాలు సూచనల స్వీకరణ
- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్ :** ప్రతి పాఠశాలలో డిసెంబర్ 7న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణ చేయబడుతుందని విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల పెంపునకు తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతగానో తోడ్పడుతుందని చిత్తూరు జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు అందించడంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ నెల 7న జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థి తల్లిదండ్రులు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమానికి విద్యా శాఖ అధికారులతో పాటు పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖల, సంక్షేమ శాఖల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొంటారన్నారు. పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పన, భవనాలను ఏర్పాటు చేయడమైనదని, మెరుగైన ఫలితాలు సాధించవలసి ఉందన్నారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, మధ్యాహ్న భోజన పథకం, తదితర అంశాల పై తల్లిదండ్రుల నుండి సూచనలు స్వీకరిస్తామన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డు ఆరోగ్య స్థితిగతులను కార్డు రూపంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, డీఈఓ వరలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జీతాలు రాక ఉద్యోగులుకు తీరని తిప్పలు

- రెండు నెలలు పూర్తయిన అందని జీతాలు
- అయోమయ పరిస్థితిలో భార్య పుస్తెలు తాకట్టు పెట్టి జీవనం సాగిస్తున్న ఉద్యోగులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, ఆచార్య ఎన్.జి. రంగా వర్సిటీ ఆధ్వర్యంలోని నడిచే శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో రెండు నెలలు పూర్తవుతున్న జీతాలు అందక శాశ్వత బోధన, బోధనేతర ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగుల పరిస్థితి ఆందో ళనకరంగా ఉంది. ముఖ్యంగా ఎస్వీయూ, శ్రీపద్మావతి మహిళా వర్సిటీలలో బోధన, బోధనేతర సిబ్బందికి రెండు నెలలు పూర్తయి మూడో నెలలో 8 రోజులు పూర్తవుతున్న ఇప్పటివరకు జీతాలు అంద కపోవడం సిబ్బంది తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే వర్సిటీలోని పలువురు శాశ్వత అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తమ విలువైన వస్తువులను, బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ఈఎమ్ఐ లు కడుతున్నట్లు వాపోతున్నారు. మరి కొంతమంది బోధనేతర సిబ్బంది తమ భార్యల పుస్తెలను కూడా తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 17 విశ్వవిద్యాలయాల్లో పనిచేసే సిబ్బంది కూడా చాలా తక్కువగా ఉన్న వారి జీతాలను కనీసం రెండు నెలల తర్వాత అయినా ఇవ్వకుండా ప్రభుత్వం నాన్చుడు ధోరణిలో వ్యవహరిస్తుండడం ఉద్యోగులకు తీవ్ర వేదన మిగుల్చుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగులు జీతాలు లేక తీవ్ర అసంతృప్తి, నిరాశ, నిస్తులలో కురుకుపోయారు. ఎస్వీయూలో శాశ్వత అధ్యాపకులు 159 మంది, బోధనేతర ఉద్యోగులు 482 మంది, టైం స్కేల్ ఉద్యోగులు 350 మంది, అకడమీక్ కన్సల్టెంట్లు 200 మంది పైగా పనిచేస్తున్నారు. వీరందరికీ దాదాపుగా రెండు నెలలు పైగా జీతాలు రాకపోవడం తీవ్ర బాధాకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీ ఉన్నతాధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో జీతాలు వచ్చేలా చూడాలని కోరుతున్నారు.

## 18 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ఇద్దరు అరెస్టు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లా గిద్దలూరు అటవీ ప్రాంతంలో 18 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని,ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు గురువారం అరెస్టు చేశారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు కార్యాచరణతో టాస్క్ ఫోర్సు ఎస్పీ,పీ.శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో డీఎస్పీ జీ.బాలిరెడ్డి మార్గనిర్దేశంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పీ.నరేష్ టీమ్ కూంబింగ్ నిమిత్తం కొమరోలు చేరుకున్నారు. అక్కడ నుంచి అటవీ అధికారులు లక్ష్మీ నాయక్,జమాల్ వల్లిలతో కలసి గిద్దలూరు డివిజన్ చింతలపల్లి వైపుగా కూంబింగ్ చేపట్టారు.అక్కడ కనుమబావి రస్తా వద్ద కొంతమంది వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని సమీపించే సరికి కొందరు పారిపోగా, ఇద్దరు పట్టుబడ్డారు. పట్టుబడ్డ వారిని ప్రకాశం జిల్లా వాసుగా గుర్తించారు. ఆ సమీపంలో వెతుకగా, 18 ఎర్రచందనం దుంగలు లభించాయి. దుంగలతో పాటు, ఇద్దరు వ్యక్తులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## విద్యాలయాల్లో అన్యమత ప్రచారాలకు తావులేదు

- టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవారి పాదాల చెంత ఉన్న వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అన్యమత ప్రచారాలకు తావు లేదని, రెండు రోజులకు ముందు జరిగిన సంఘటన బాధాకరమని టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం యూనివర్సిటీ విసి సిహెచ్ అప్పారావు, రిజిస్టర్ భూపతి నాయుడును కలసి అన్యమత ప్రచార జరిగిన ఘటనపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యమత ప్రచారం జరిగిందన్న విషయంపై స్పష్టమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. శ్రీవారి పేరుతో ఉన్న యూనివర్సిటీలో అన్యమత ప్రచారాలకు తావు లేదని, ఇలాంటి సంఘటనలు పునరావడం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. దీనిపై స్పందించిన వీసీ మాట్లాడుతూ ఇప్పటికే నలుగురు సభ్యులతో నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశామని, విచారణ శరవేగంగా జరుగుతోందన్నారు. కమిటీ నివేధకను పరిశీలించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, పొన్నగంటి భాస్కర్, కొత్తపల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## అండర్ ప్యాసేజ్ ఫెసిలిటీ మంజూరు చేయండి... కేంద్రానికి ఎంపీ దగ్గుమళ్ళ లేఖ

- స్పందించిన జాతీయ రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ
- హర్షం వ్యక్తం చేస్తున్న చిన్న వెపంజేరి, శెట్టి ఫారం గ్రామ ప్రజలు

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చొరవతో గంగాధర నెల్లూరు నియోజకవర్గం, జీడి నెల్లూరు మండలం, చిన్న వెపంజేరి రెవెన్యూ శెట్టి ఫారం గ్రామానికి సంబంధించి, అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి మార్గం సుగమం అయ్యింది. గత మూడు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లా, జీడి నెల్లూరు మండలం, చిన్న వెపంజేరి రెవిన్యూ శెట్టిఫారం గ్రామ ప్రజలు అండర్ ప్యాసేజ్ ఫెసిలిటీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, రాకపోకలు సాగించే వారు. ఈ నేపథ్యంలో తాము పడుతున్న ఇక్కట్లను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు దృష్టికి తీసుకెళ్లారు. ఎవరైనా మృతిచెందితే.. భౌతిక కాయా న్ని శ్మశాన వాటికకు తరలించేందుకు సరైన దారి లేక నరకయాతన అనుభవిస్తు న్నాని ఎంపీకి మొరపెట్టుకున్నారు. అంతేకాకుండా చిత్తూరు -తచ్చూరు జాతీయ రహదారి యన్.హెచ్-716బి తమ గ్రామానికి సమీపంలో ఉందని చెప్పారు.దీని ప్రక్కనే వెయ్యి ఎకరాల సాగు భూమి ఉందనీ, అక్కడి చేరుకుని..., పొలం పనులు చేసుకునేందుకు కూడా వీలు లేకుండా పోయిందని ఎంపీ దగ్గుమళ్ళకు తాము పడుతున్న కష్టాలను వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు జీడి నెల్లూరు మండలం, చిన్న వెపంజేరి రెవెన్యూ శెట్టి ఫారం గ్రామ అండర్ బ్రిడ్జ్ ప్యాసేజ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ... కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటు.. జాతీయ రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో స్వయంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇందుకు తక్షణం స్పందించిన జాతీయ రోడ్డు రవాణా శాఖ..,చిన్న వెపంజేరి రెవెన్యూ శెట్టి ఫారం గ్రామ అండర్ బ్రిడ్జ్ ప్యాసేజ్ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపడంతో పాటు, అండర్ బ్రిడ్జ్ ప్యాసేజ్ నిర్మాణానికి సంబంధించి అనుమతినిస్తూ.., ఎంపీ దగ్గుమళ్ళకు సమాధానంగా లేఖ రాసింది. దీంతో మూడేళ్ళ అండర్ బ్రిడ్జ్ ప్యాసేజ్ సమస్యకు పరిష్కారం లభించడంతో చిన్న వెపంజేరి రెవెన్యూ శెట్టి ఫారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. యన్.డి.ఏ ప్రభుత్వానికి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేసే ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు లాంటి పార్లమెంటు సభ్యులు దొరకడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు ఆనందం వ్యక్తం చేశారు.



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** భూ సమ స్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభు త్వం గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో చిత్తూరు రూరల్, గుడిపాల మండలాల పరిధిలో డిసెంబర్ 6 శుక్రవారం నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. చిత్తూరు అర్బన్ పరిధిలో శుక్రవారం నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయ న్నారు. రెవెన్యూ అధికారులంతా ఈ సదస్సులో భాగంగా గ్రామాలకు వస్తున్నారన్నారు. ప్రజ లు, రైతులు తమ భూ సంబంధిత సమస్యలను ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవా లన్నారు. భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సులు నిర్వహిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయి రికార్డులతో సదస్సుకు హాజరై ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏ గ్రామంలో ఏ రోజు రెవెన్యూ సదస్సులు జరుగుతాయనే విషయాన్ని సంబంధిత గ్రామాల్లో ముందస్తుగానే ప్రజలకు తెలియచెప్పాలని, దండోరా వేయించాలని అధికారులకు సూచించారు.

# నగర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నగర అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగర పరిధిలోని 35వ డివిజన్ భవానినగర్ లో వివిధ పనులకు భూమి పూజ చేపట్టారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో 35వ డివిజన్‌లో పలు చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులకు,రోడ్ ప్యాచ్ వర్క్ల కోసం 33లక్షలు మంజూరు చేసింది. టిడిపి కార్పొరేటర్ ఆర్సీ ముని కృష్ణా నేతృత్వంలో అభివృద్ధి పనులు భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరుకాగా, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు, పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ తోకలకు భూమి పూజ నిర్వహించారు. నగరంలోని అన్ని డివిజన్ లను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, ఏపి అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, మబ్బు దేవనారాయణ రెడ్డి, పొలకల మల్లిఖార్జున్, శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్, రాజా రెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగభూషణం, ఆర్సీ శ్రీనివాస్, ఎస్వీఎం శ్రీధర్, సుబ్బు యాదవ్, లక్ష్మి పాల్గొన్నారు.



# శ్రీరంగం వైష్ణవుల సేవలు అమోఘం: టీటీడీ ఈఓ

**- శ్రీ పద్మావతి అమ్మవారి వాహనసేవలో తరిస్తున్న శ్రీరంగం శ్రీవైష్ణవులు**
**- వాహన సేవల బేరర్లను సన్మానించిన టిటిడి ఈవో**

**తిరుచానూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో ఉదయం, సాయంత్రం వాహన సేవలలో 2.5 టన్నుల బరువు ఉన్న వాహనాన్ని మోస్తున్న శ్రీరంగం శ్రీవైష్ణవులను గురువారం 10 గ్రాముల శ్రీవారి వెండి డాలర్, స్వామి వారి ప్రసాదాలతో టీటీడీ ఈఓ జె.శ్యామలరావు సన్మానించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీవైష్ణవ సంప్రదాయపరులు గత 32 ఏళ్లుగా విశేష సేవలు అందిస్తున్నారన్నారు. ఒక్కో వాహనానికి మర్రి ఊడలతో తయారు చేసిన 28 అడుగుల పొడువైన 4 తండ్లు, కొయ్యతో తయారు చేసిన రెండు అడ్డ పట్టీలు, గొడుగు పలకలు, ఇద్దరు అర్చకులు, గొడుగులు పట్టుకునేందుకు మరో ఇద్దరు ఉంటారన్నారు. వీటి అన్నింటినీ కలిపితే ఒక్కో వాహనం దాదాపు 2.5 టన్నులకు పైగా బరువు ఉంటుందన్నారు. వాహన బేరర్లు అందరూ చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఐటి రంగంలోను, రైల్వే ఉద్యోగులు, బ్యాంక్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులుగా పని పనిచేస్తున్నారని, వీరితోపాటు విద్యార్థులు కూడా ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్, సిఈ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈఓ గోవింద రాజన్, అన్నప్రసాదం స్పెషల్ ఆఫీసర్ జీఎల్ఎన్ శాస్త్రీ , ఉన్నతాధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.





# బయో ఫ్యూయల్ ప్రాజెక్టుల ఆర్థిక మద్దతుపై కేంద్రం ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏంటి

**- తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి**



**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి జీవన్ యోజన కార్యక్రమం కింద 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ.314.36 కోట్లను 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.227.26 కోట్లకు తగ్గించడం వలన ప్రాజెక్ట్ డెవలపర్లకు ఎదురయ్యే అనేక సవాళ్ల గురించి కేంద్ర ప్రభుత్వానికి అవగాహన ఉందా అని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఈ సవాళ్లలో పరికరాల సరఫరాదారులను కనుగొనడం, సమయానికి అవసరమైన అనుమతులు పొందడం, సరఫరా చెయిన్ సమస్యలు ఎదుర్కొనడం వంటివి ఉన్నాయని ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ డెవలపర్లకు సహాయంగా ఏవైనా చర్యలు తీసుకుంటున్నదా, అలాగే ఆధునిక బయోఇథనాల్ ప్రాజెక్టులకు ఆర్థిక మద్దతు ప్రస్తుతం ఎలా ఉన్నది, అమలులో ఉన్న, నిర్మాణంలో ఉన్న, ఇంకా ప్రారంభించాల్సిన ప్రాజెక్టుల స్థితి గురించి కూడా ఎంపీ ప్రశ్నించారు. “బోల్ట్-ఆన్” మరియు “బ్రౌన్‌ఫీల్డ్” ప్రాజెక్టుల అనుసరించాల్సిన ప్రమాణాల గురించి కూడా ఆయన వివరాలు కోరారు. ఈ ప్రశ్నతో, ప్రాజెక్ట్ డెవలపర్లకు సహాయం అందించడానికి అవసరమైన చర్యలు, ప్రాజెక్టుల స్థితి, ఆర్థిక మద్దతు గురించి స్పష్టమైన సమాధానాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖా సహాయ మంత్రి సురేష్ గోపి సమాదానం ఇస్తూ ప్రధానమంత్రి జీవన్ యోజన కార్యక్రమం కింద, బయో ఫ్యూయల్ ప్రాజెక్టుల స్థాపనకు ఆర్థిక మద్దతు ప్రాజెక్ట్ డెవలపర్ల ద్వారా నిర్ధారించిన ప్రాజెక్ట్ పురోగతి ఆధారంగా విడుదల చేయబడుతుందని తెలియజేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.314.36 కోట్ల కేటాయింపు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.227.26 కోట్ల కేటాయింపు మానిటరింగ్ ద్వారా నిధుల విడుదల సరిపడే రీతిలో ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా, ప్రాజెక్ట్ డెవలపర్లు చేసిన పురోగతిని దృష్టిలో ఉంచుకుని నిధుల విడుదల జరుగుతుందన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ 2జి ఇథనాల్ ఉత్పత్తికి స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేశాయని తెలిపారు. 2జి ఇథనాల్ ఉత్పత్తికి సంబంధించిన ప్రాథమిక పరికరాలు ష్రెడర్, వెట్ వాషర్, ప్రీ-ట్రీట్‌మెంట్ యూనిట్, ఎంజైమాటిక్ జలవిశ్లేషణ యూనిట్, ఫెర్మెంటర్, కో ఫెర్మెంటర్, డిస్టిలేషన్, డీహైడ్రేషన్ కాలమ్, బాయిలర్ మొదలైన వాటితో సహా దేశంలోని వివిధ పరికరాల తయారీ కంపెనీలచే తయారు చేయబడతాయని తెలియజేశారు. సరఫరా గొలుసు సంబంధిత సవాళ్లు ఏవైనా ఉంటే, వాటిని సంబంధిత సంస్థలతో కలిసి ప్రభుత్వమే పర్యవేక్షించి, వాటిని సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆగస్టు 2024లో, ప్రభుత్వమే పీఎం జీవన్ యోజనలో సవరణలు చేసిందని ఈ సవరణలతో “బోల్ట్-ఆన్”, “బ్రౌన్‌ఫీల్డ్” ప్రాజెక్టులకు ఆర్థిక మద్దతు అందించేందుకు అర్హతను కల్పించిందని ఈ ప్రశ్నకు మంత్రి సమాదానంగా తెలియజేశారు.

# క్రీడాకారుల ప్రోత్సాహానికే స్పోర్ట్స్ కాంప్లెక్స్ :ఎమ్మెల్యే ఆరణి

**మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి**
**: కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్**
**మానసిక, శారీరక దృఢత్వం కోసం క్రీడల వైపు ఆసక్తి చూపాలి**
**: శాప్ చైర్మన్ రవి నాయుడు**

**తిరుపతిబ్యూరో, తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** క్రీడలు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి అభ్యున్నతకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగర ప్రజలకి మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అందుబాటులో తెచ్చామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. మానసిక శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడాకారులందరూ క్రీడలపై ఆసక్తి చూపి ఉన్నత స్థాయికి చేరుకోవాలని శాప్ చైర్మన్ ఆనిమిని రవి నాయుడు ఆకాంక్షించారు. మున్సిపల్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరా మైదానంలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను గురువారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించే దశగా మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను తిరుపతి ప్రజలకు అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో ఆధ్యాత్మిక నగరానికి స్మార్ట్ నగరంగా చేస్తున్నామన్నారు.2018-19 సంవత్సరంలో ఇండోర్ స్టేడియంకు అనుమతులు వచ్చాయని, నేడు ఇండోర్ స్టేడియం పనులు చేసి ప్రారంభించామని తెలిపారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో బాస్కెట్ బాల్, టెన్నిస్, వాల్ బాల్ వంటి ఆటలను క్రీడాకారులకి అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో నగర అభివృద్ధి పనులు, మున్సిపల్ నిధులతో గుంతలు లేని రోడ్ల లేని పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కావున నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర ప్రజలందరికి కోసం మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసామన్నారు. సుమారు రూ. 8.80 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టామన్నారు. ప్రజలకు క్రీడాకారులకు పలు రకాల క్రీడలను అందుబాటులోకి తీసుకొని రానున్నామని శుభ పరిణామమని తెలిపారు. ఈ ఇండోర్ స్టేడియం నందు బాస్కెట్ బాల్, వాలీబాల్ షటిల్ వంటి క్రీడలతో పాటు ఇండోర్ క్రీడలు అందుబాటు లోకి వచ్చాయని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ నందు రెండు బ్యాడ్మింటన్ కోర్టులు, వాలీబాల్, బాస్కెట్ బాల్ కోర్టులు ఉంటాయన్నారు, మొదటి అంతస్తు నందు రెండు టేబుల్ టెన్నిస్ కోర్టులు, రెండు క్యారమ్ బోర్డులు, ఒక ఎయిర్ హాకీ, ఒక పూల్ టేబుల్ కోర్టులు, రెండవ అంతస్తులో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిరంతరాయంగా తిరుపతి ప్రజలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు ఎల్లప్పుడూ క్రీడలు నిర్వహణ జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శాప్ చైర్మన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ను క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చాలని సంకల్పంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తెచ్చామని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడల ఎంతో ముఖ్యమని వీటిపై ఆసక్తి చూపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయంతో క్రీడాకారులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. తిరుపతిని స్పోర్ట్స్ హబ్ గా మార్చాలని సంకల్పంతో తిరుపతి నగరం జాతీయ క్రీడలకు వేదిక కావాలని ఆలోచనతో స్టేడియం ఏర్పాటుకు రూపకల్పన జరిగిందని అన్నారు. ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. ఈ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ మార్చేలా స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుందని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో క్రీడాకారులు ప్రోత్సహించేందుకు ఈ మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఎంతో ఉపయోగపడుతుందని, క్రీడాకారులందరూ ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సద్వినియోగం చేసుకుని తిరుపతి ఖ్యాతిని దశ దిశలా చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ నుంచి క్రీడాకారులకు ఎప్పుడు ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే, శాప్ చైర్మన్ తో కలిసి వాలీబాల్, టెన్నిస్ ఆడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు సుగుణమ్మ, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు విజయ్ కుమార్, చందన, కార్పొరేటర్లు, అన్నా అనిత యాదవ్, నరసింహాచారి, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, దూది కుమారి, శ్రీదేవి, నగర టిడిపి ప్రధాన కార్యదర్శి మైనర్ మహేష్ యాదవ్, జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, సుభాషిని, మాధవరావు, పొలకల మల్లికార్జున్, ఏంది ఎక్కువ టైం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని రూరల్ మండలం తహసిల్దార్ రామానుజులు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి జనవరి 8 వరకు తిరుపతి రూరల్ మండలంలో గ్రామపంచాయతీలలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని గ్రామాలలో భూ సమస్యలు ఉంటే, గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులకు తెలియపరచాలన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రెవెన్యూ సదస్సు సద్వినియోగం చేసుకోండి

**వాకాడు మేజర్ న్యూస్ :** మండలంలో రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ రామయ్య తెలిపారు. మండలంలోని కొండూరు, అందల మాల గ్రామాలలో, కొండూరు సచివాలయంలో రెవెన్యూ సదస్సు జరుగుతుందని, ఆ రెండు రెవెన్యూ గ్రామాలలో భూ సమస్యలు పరిష్కరిస్తారని, రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి...

**మంగళం మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సు నిర్వహిస్తుందని తిరుపతి అర్బన్ తహసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి తమ గ్రామ పంచాయతీలో ఉన్న రెవెన్యూ సమస్యను, వారి గ్రామపంచాయతీలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులో అర్జీ ద్వారా అభ్యంతరాలు ఉంటే అధికారులకు అందజేసి భూ సమస్యను పరిష్కరించుకోవచ్చున్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**గుడిపాల,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ నరహరిపేట హై స్కూల్ పరిధిలోని భవితా కేంద్రం నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ను మండల విద్యాశాఖ అధికారి -2 గణపతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వీరు భవిత కేంద్రం నందు నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ మరియు ప్రత్యేక విద్యను గురించి వివరిస్తూ మన గుడిపాలలో చదువుకున్న దివ్యాంగులు విద్యార్థులుప్రస్తుతము ఉన్నత డిగ్రీ బీటెక్ వివరించారు. ఎంతో సమయస్ఫూర్తితో ప్రభుత్వము దివ్యాంగులకుప్రత్యేక శిక్షణ ద్వారా ఆట పోటీలు నిర్వహించి ఉన్నతచదువుపై శ్రద్ధ వహించి ప్రోత్సహిస్తున్నట్లు ఎంఈఓ గణపతి తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎంఈఓ తెలిపారు. తర్వాత ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పి ఉపా ధ్యాయులు వాణి బబిత, ఎంఆర్‌సి సిబ్బంది, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొనడం జరిగింది. చివరగా కందవిలాస్ హోటల్ యాజమాన్యం దిలీప్, ప్రేమ్ , వినాయకం, విచ్చేసినవారందరికీ రుచికరమైన భోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది.




## అక్రమ కట్టడాలు తొలగించండి

**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు తాసిల్దార్ భార్గవి గురువారం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. మండలంలో గ్రామపంచాయతీలలో వరవ కాలువలు పై అక్రమ కట్టడాలును తొలగించాలని కోరారు.

## చిట్టేడు గ్రామంలో శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవం



**కోట మేజర్ న్యూస్ :** కోట మండలం చిట్టేడు గ్రామంలో ఈనెల డిసెంబర్ 6వ తేదీ 11వ తేదీ వరకు పోలేరమ్మ జాతర మహోత్సవం జరుగును. మొదటగా శుక్రవారం మధ్యాహ్నం గ్రామ దేవత చిట్టేటమ్మ గ్రామ పొంగళ్ళు కార్యక్రమము. రెండవ రోజు శనివారం గంగపెట్టె శ్రీ అంకమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ బంగారమ్మ కళశాలతోటి గ్రామ ఉత్సవము నిలుపుదల, మూడవ రోజు ఆదివారం శ్రీ అంకమ్మకు మధ్యాహ్నం గ్రామ పొంగళ్ళు, ఐదవ రోజు సోమవారం కొనేరు వద్ద శ్రీ బంగారమ్మ గంగపెట్టె ఉత్సవము గ్రామ పొంగళ్ళు. మంగళవారం సాయంకాలం శ్రీ పోలేరమ్మ దిష్టి తీర్పులు గుడియందు నిలుపుట. బుధవారం ఉదయం నుండి శ్రీ పోలేరమ్మ వారి గ్రామ ఉత్సవము వివిధ పుష్పాలంకరణతో, బాణసంచా వేడుకలతో, మేళ తాళముల సందళ్ళతో జరుగును. మొక్కుబడులు పొంగళ్ళు.బుధవారం రాత్రి వేకువఝామున 4 గం?ల నుండి శ్రీ పోలేరమ్మ వారిని సాగనంపుట అనే కార్యక్రమాలు జరుగును. కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ పోలేరమ్మ వారి ఆశీస్సులు పొందవలని ప్రజలకు తెలియజేస్తున్నాం.

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలు ను పరిష్కరించేందుకు దోహద పడతాం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** విభిన్న ప్రతిభావంతుల సమస్యలు ను పరిష్కరించేందుకు దోహద పడతాం అని మండల విద్యాధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్ అన్నారు. కార్వేటి నగరం లో భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా హాజరై పిలుపునిచ్చారు. దివ్యాంగులు కూడ సాధారణ మనుషులతో సమానంగా చూడాలి అని, వారిని చదివించి ఉన్నత స్థాయికి తీసుకుని రావడంలో తల్లితండ్రుల, సహిత విద్య ఉపాధ్యాయులు బాధ్యత అని మండల విద్యాధికారులు తెలిపారు.పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ ఇచ్చే సదుపాయాలు ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో యశోద కార్తీక్ మీనా సహిత ఉపాధ్యాయురాలు ధనంజయులు, సింధుజ, రేఖ ఈ సందర్భంగా పిల్లలకు ఆటపాటలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంచమి తీర్థానికి వచ్చే భక్తులకు అంకితభావంతో సేవలు అందించండి

**-టీటీడీ ఉద్యోగుల సేవలపై**
**ఆనందం వ్యక్తం చేసిన ఈఓ జె. శ్యామల రావు**



**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో అత్యంత ముఖమైన పంచమి తీర్థానికి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు హృదయ పూర్వకంగా సేవలందించాలని టిటిడి ఈవో శ్రీ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. పంచమి తీర్థానికి డిప్యూటేషన్ పై నియమితులైన ఉద్యోగులు తమ విధులను మరింత అంకితభావంతో సేవలు అందించాలని టీటీడీ ఈవో కోరారు. తిరుచానూరు ఆస్థాన మండపంలో గురువారం సాయంత్రం ప్రత్యేకంగా టిటిడి సిబ్బందిని, శ్రీవారి సేవకులను ఉద్దేశించి ఈవో మాట్లాడుతూ, పంచమి తీర్థం పర్వదినం సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు తమిళనాడు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు తిరుచానూరులో నాలుగు హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే భక్తులు హోల్డింగ్ పాయింట్లలో విశ్రాంతి తీసుకుంటున్నారని, వీరికి అన్న ప్రసాదాలు, అల్పాహారము, తాగునీరు, బాదంపాలు అందించేందుకు టిటిడి ఉద్యోగులు, శ్రీవారి సేవకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పుష్కరిణిలో ఒకేసారి 16 వేల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించవచ్చని, రోజంతా స్నానాలు చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శుభ ఘడియలు రోజంతా ఉంటాయని, భక్తులు తోపులాటలకు గురికాకుండా సాయంత్రం వరకు స్నానం ఆచరించవచ్చు అని తెలిపారు. భక్తులు సహకరించాలని కోరారు. పుష్కరిణిలోకి అవసరమైన ప్రవేశ, నిష్క్రమణ గేట్లు, క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. 1700 మంది భద్రతా సిబ్బంది, డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నట్లు వివరించారు. శ్రీవారి సేవకులు భక్తులకు అందిస్తున్న సేవల వల్ల టిటిడికి చాలా మంచి పేరు వచ్చిందన్నారు. అదేవిధంగా టిటిడి ఉద్యోగులు మరింత బాధ్యతతో సేవలు అందించాలని, ఉద్యోగుల సేవలపై ఈవో ఆనందం వ్యక్తం చేశారు.తిరుమల శ్రీవారి ఆలయం నుండి ఉదయం 4.30 గంటలకు శ్రీవారి సారె బయలుదేరి అలిపిరికి చేరుకుంటుందని చెప్పారు. అలిపిరి నుండి శ్రీ కోదండ రామస్వామి ఆలయం, శ్రీ గోవిందరాజుస్వామి ఆలయం, తిరుచానూరులోని పసుపు మండపం, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తర్వాత పంచమి మండపంకు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించనున్నట్లు చెప్పారు. సారే ఊరేగింపులో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో వివరించారు. పంచమి తీర్థం రోజున ప్రత్యేకంగా 1,000 మంది శ్రీవారి సేవకులతో అన్నప్రసాదం, తాగునీరు పంపిణీ చేయనున్నట్లు ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్, సిఈ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈవో గోవిందా రాజన్, డిప్యుటేషన్ ఉద్యోగులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## వీధి దీపాల నిర్వహణ పరిశీలించిన కమిషనర్ నరసింహ ప్రసాద్



**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగరంలో వీధి దీపాల నిర్వహణను పక్కాగా చేపట్టాలని, విధి దీపాలు లేనిచోట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కమిషనర్ నగరంలోని న్యూట్రిన్ ఫ్యాక్టరీ రోడ్డు, ఇరువారం జంక్షన్, ఐటీసీఎల్ క్వార్టర్స్ ప్రాంతాల్లో విద్యుత్ దీపాలను పరిశీలించారు. నూట్రిన్ ఫ్యాక్టరీ వద్ద జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ మరమ్మత్తు పనులను తనిఖీ చేశారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేసి లైటింగ్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలన్నారు. ఇరువారం జంక్షన్ వద్ద హై మాస్ లైట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇరువారం వద్ద బెంగళూరు రహదారి, ఐటీసీఎల్ క్వార్టర్స్ వద్ద నూతన లైట్లు ఏర్పాటుకు వీలుగా ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని, లైట్లు బిగించాలని ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ అశోక్, ఏఈ లోకేష్, వార్డు కార్యదర్శులు ఉన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహణ



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పై అనేక పిర్యాదులు వస్తున్నాయని రెవిన్యూ సదస్సులను ఈ నెల 6 నుండి జనవరి 8 వరకు నిర్వహించనున్న నేపత్యంలో అందరూ ప్రజా ప్రతి నిధులు, ఎన్జీఓ లు, రైతుసంఘాల ప్రతినిధులు రెవిన్యూ సదస్సుల నిర్వహణకు హాజరై విజయవంతం చేయాలని, భూ ఆక్రమణకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తాహాశిల్దార్ హనుమంతు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ , సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రమా స్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేస్తారన్నారు. షెడ్యూల్ ప్రకారం,రెవెన్యూ సదస్సులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహిస్తారన్నారు.

## ఏపీ ఫైబర్ నెటవర్క్ సమస్యలు పరిష్కరించండి



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఏపీ ఫైబర్ నెటవర్క్ సమస్యలును పరిష్కరించాలని గురువారం ఏపీ ఫైబర్ చైర్మన్ జి. వి.రెడ్డిని భాగ్యలక్ష్మి త్రిలోక్ మర్యాద పూర్వకగా కలిసారు. కుప్పంలో ఉన్న ఏపీ ఫైబర్ నెటవర్క్ సమస్యలు గురించి వివరంగా తెలిచేయాడం జరిగిందని తెలిపారు. చైర్మన్ జి. వి. రెడ్డి వెంటనే స్పందించి నెటవర్క్ లో ఉన్న సమస్యలు ను తొందరగా పరిష్కారం చేస్తామని హామి ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.

## ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని పి.బి నత్తం గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు ప్రపంచ నేల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధి కారి మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల చెడును అరికట్టాలని సూచించారు. పరిమితికి మించిన ఎరువుల వినియోగంతో నేలలు దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. నేల చెడును అరికట్టకపోతే భవిష్యత్ తరాలకు పెను ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నేల చెడును సమర్థవంతంగా అరికడితేనే సమాజానికి మేలు జరుగుతుందని చెప్పారు. పంటల సాగు సరళిని, సేంద్రియ ఎరువుల వినియోగం, సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ సాగుపై రైతులకు వివరించారు. నేలలపై ఆధారిత రైతులకు నేల సంరక్షణ, నిర్వహణ కాపాడుకోవలసిన అవసరాన్ని రైతులకు శిక్షణ ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నేల సంరక్షణ వివిధ పంటలు సాగు విధానం నవధాన్యాలు సాగు, పంట మార్పిడి, చెరువు మట్టి పొలాలకు వినియోగించడం, వాటిని అడ్డంగా మన్నడం ప్రకృతి వ్యవసాయ పద్ధతులైన ఘన ద్రువ జీవమృతం కషాయాలను విరివిగా వినియోగిస్తూ రసాయనాలను తగ్గించి భూసారాలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పోజి, అమృతవల్లి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** ఏర్పాటు చేసిందని తిరుపతి రూరల్ మండలం తాహసిల్దార్ రామానుజులు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి జనవరి 8 వరకు తిరుపతి రూరల్ మండలంలో గ్రామపంచాయతీలలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని గ్రామాలలో భూ సమస్యలు ఉంటే, గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులకు తెలియపరచాలన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంతో పాటు కుప్పం నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుప్పం ఎన్టీఆర్ భవన్ లో గురువారం జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ...ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మెగా డీఎస్సీ పై మొదటి సంతకం పెట్టారన్న విషయాన్ని గుర్తు చేశారు. ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చెప్పిన హామీల్లో భాగంగా రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఐదు నెలల్లో శ్రీ సిటీకి 15 నూతన కంపెనీలు వచ్చాయన్నారు. కుప్పం నుంచి 30 నుంచి 40 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## 7వ తేదీ త్రిసాయుధ దళాల పతాకావిష్కరణ

- జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి రాఘవులు



చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. ఈనెల 7వ తేదీన త్రిసాయుధ దళాల పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి రాఘవులు తెలిపారు. భారత సైన్యములో మాతృ భూమికై విశిష్ట సేవలను అందిస్తూ తమ జీవితాలను త్యాగము చేసిన వీర జవానులను త్రిసాయుద దళాలలో ప్రస్తుతము విశేష సేవలతో దేశ సౌభ్రాతృత్వమును స్వేచ్ఛా స్వాతంత్రములను దేశ సరిహద్దులను కాపాడుటలో నిరంతరము సేవలను అందించుచున్న సైనికుల వారి కుటుంబ సభ్యుల, మాజీ సైనికుల త్యాగనిరతిని స్మరించు కొను దినము. ఈ పవిత్ర దినమును ఘనముగా జరుపుకొనటలో ప్రతి పౌరుడు సంఘీభావము తెలుపుతూ తమ వంతుగా త్రి సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరివిరిగా విరాళాలు ఇచ్చి భారత సైన్యములో మాతృ భూమికై విశిష్ట సేవలను అందిస్తున్న వీర జవానుల త్యాగనిరతిని స్మరించు కొనవలెను. పై కార్యక్రమము కలెక్టరు జిల్లా మెజిస్ట్రేట్,చిత్తూరు వారి అధ్వర్యము లో జిల్లా సైనిక సంక్షేమ అధికారి వారి సిబ్బంది, యస్. సి సి కెడేట్స్, మాజీ సైనికులు పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం పెదకాపల్లి గ్రామంలో పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్నం అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే భోజనంలో రాజీ పడకుండా మెనూ ప్రకారం భోజనాలను వడ్డించాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు తెలియజేశారు.

## రెవెన్యూ సదస్సులు వినియోగించుకోండి

- ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో శుక్రవారం నుండి ప్రారంభం అవుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ ఆక్రమణలు. భూ సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కారం చేస్తామని తెలిపారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ సదస్సులను ప్రతి గ్రామంలో నిర్వహించడానికి రెవెన్యూ శాఖ ఏర్పాట్లు చేస్తుంది. రెవెన్యూ సచివాలయ%శీ% పరిధిలో గ్రామాలు వారిగా రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తూ అక్కడ భూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తన పరిధిలోని ఎనిమిది మండలాల్లో భూ సమస్యలు పరిష్కారానికి రేపటి నుంచి 33 రోజులపాటు రెవెన్యూ సదస్సులను గ్రామాలు వారిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా భూ అక్రమణాలపై దృష్టి సారించి వాటిపై వచ్చే ఫిర్యాదులు ఆధారంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శివయ్య అన్నదనానికి విరాళం



**శ్రీకాళహస్తి అర్బన్ దేవస్థానం మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన%శీ%నకు నిత్యాన్నదాన పథకానికి బెంగళూరు వాస్తవ్యులు కె. సంతోష్ రూ. 5 లక్షలు చెక్కు రూపంలో విరాళంగా ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి క్రిష్ణారెడ్డికి అందజేశారు. వారికి ఆలయ పిఆర్ఓ. రవి ప్రత్యేక దర్శనం, వేదఆశీర్వదం ఏర్పాటు చేసి స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో డిసెంబర్ 6 నుండి జనవరి 3వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసిల్దారు రమేష్ బాబు తెలిపారు. మండలంలోని 32 రెవెన్యూ గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని తహసిల్దార్ కోరారు.

# ఎస్వీ వైద్య కళాశాలతో ఎస్వీయు ఒప్పందం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఎస్వీ వైద్య కళాశాల పరస్పరం బోధన, పరిశోధనలలో పరస్పర అవగాహన ఒప్పందాన్ని గురువారం చేసుకున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు విసి ఆచార్య అప్పారావు, ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎ చంద్రశేఖరన్‌లు అవగాహన ఒప్పంద పత్రాలను పరస్పరం అందిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వసి టీవీసి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ వైద్య పరిశోధనలో వస్తున్న పలు మార్పులను పరిశోధించుటకు ఎస్వీయులోని సైన్స్ విద్య సైన్స్ పరిశోధకులు అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరంగా ఒప్పందం ఉంటుందన్నారు. కొన్ని అరుదైన వైద్య పరిశోధనలు వర్సిటీలోని బాటనీ, జువాలజీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రీ వంటి శాస్త్రాలలో సరికొత్త ఆవిష్కరణకు ఆస్కారం ఉంటుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఇలాంటి ఒప్పందాలు వలన ఎస్వీ విశ్వవిద్యాలయం, ఎస్ వి వైద్య కళాశాల వైద్య విద్యార్థులకు, సైన్స్ అండ్ సోషల్ సైన్స్ విద్యార్థిని విద్యార్థులకు, పరిశోధనలపై మంచి పట్టు సాధించుటకు అవకాశం ఉంటుందన్నారు. ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ మాట్లాడుతూ ఎస్వీయూతో ఎస్ వి వైద్య కళాశాల వివిధ పరిశోధనలతో అవగాహన ఒప్పందం చేసుకోవడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఇలాంటి పరిశోధనల వలన వైద్య విద్యార్థులకు, ఎస్వీ విశ్వవిద్యాలయంలో వారికున్న రీసెర్చ్ ల్యాబ్ లతో పరిశోధనలు జరిపి, పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి, ఇలాంటి పరిశోధనలు ఎంతైనా అవసరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని ఏ ఇతర రాష్ట్రంలో ఇలాంటి ఒప్పందాలు చేసుకోలేదని, ఈ ఘనత ఎస్వీ వైద్య కళాశాల కు మాత్రమే చెందుతుందని అన్నారు. ఎస్వి విశ్వవిద్యాలయంలో పర్స్ అనే పరిశోధన సమస్త ఒక అడుగు ముందుకేసి పరిశోధనలో దూసుకెళుతున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవిప్రభు, ప్రసూతి వైద్యశాల సూపరిటెండెంట్, డాక్టర్ పార్థసారధి రెడ్డి, డీన్ డాక్టర్ బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్స్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డివిఎస్ఎన్ మూర్తి, ఎస్వీ వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా రెవెన్యూ సదస్సులను జయప్రదం చేయండి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజులు పాటు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే రెవిన్యూ సదస్సులను జయప్రదం చేయాలని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గాల అర్బన్, పట్టణ, మండల పరిధిలో కూడా గ్రామ సదస్సులు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ప్రజలందరూ కూడా సదస్సులకు హాజరై తమ వినతి పత్రాలను అందజేస్తూ అధికారులకు వివరాలను తెలియపరచి సమస్యలను పరిష్కరించుకోవాలని గురువారం పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం భూములు సర్వే పేరుతో అడ్డగోలుగా సర్వేలు చేయించి ఒకరి పేరు మీద ఇంకొకరికి పేర్లు మార్చిహద్దులు మార్పులు చేశారన్నారు. గ్రామాల్లో ఉన్న రైతులకి వారి ఆస్తులను అమానుషంగా రికార్డులు సృష్టించినందువల్ల తమ గోడును ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి రాష్ట్రం మొత్తం మీద కొన్ని లక్షల ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీంతో సీఎం చంద్రబాబునాయుడు వెంటనే చొరవ తీసుకుని రెవెన్యూ శాఖను ఆదేశించి తక్షణమే రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పేద దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** త్యాగరాజావీదిలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవ స్థానంలో రెడ్‌సంస్థ ఆధ్వర్యంలో పేద దివ్యాంగులకు నిత్యా వసరాలు పంపిణీ చేశారు. గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఇన్నర్ వీల్, ఆంద్రమహిళా మండలి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికీ దాతలుగా డాక్టర్ తనూజ రూ.5000, మనపాటి విక్టరీయమ్మ జ్ఞాపకర్థం కుటుంబ సభ్యులు వ్యహరించి రూ.5000 అందజేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రోహిణామ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహిళా మండలి కార్య దర్శి విష్ణువందన, ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి అనిత సభ్యులు స్నేహ లత రెడ్డి ఇంకా రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి మృతికి ప్రగాఢ సంతాపం

**రామచంద్రపురం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా రాయచోటి లోని కొత్తపల్లె ఉర్దు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సి.ఎస్. ఎజాద్ అహ్మద్ బుధవారం పాఠశాలలో విద్యార్థులు తగువు పడుతుండగా నివారించే ప్రయత్నంలో ముగ్గురు విద్యార్థులు ఉపాధ్యాయుడు పై దాడి చేసి అమానుషంగా కొట్టి చంపారనే వార్తలు వెల్లు వెత్తాయి. ఘటనకు నిరసనగా భోజనం విరామ సమయంలో కమ్మ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎల్ టి ఏ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ఆ అకృత్యానికి పాల్పడిన వారిని శిక్షించాలని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఎజాజ్ అహ్మద్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ మౌనం పాటించిన SLTA ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం.



## సమస్త వేదాల సారమే సామవేదం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సమస్త వేదాల సారమే సామవేదం అని, గీతలో కృష్ణ పరమాత్మ వేదానం సామావేదోస్మిఅని శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి రాణీ సదాశివమూర్తి తెలిపారు. సామవేద విభాగ పక్షాన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం రాణి సదాశివమూర్తి అధ్యక్షతన పరిపాలన భవనం రామేశ్వరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ కులపతులు ఆచార్య జిఎస్సార్ కృష్ణమూర్తి, అతిథులుగా కేరళ రాష్ట్రానికి చెందిన శివశంకర నంబూద్రి పాల్గొన్నారు. సామవేద విభాగ ఆచార్యులు గిరిజా ప్రసాద్ షడంగీ సదస్సు ముఖ్యోద్దఘశాన్ని సామవేద శాఖల పరిరక్షణ గూర్చి తెలిపారు. జిఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సామవేదం గొప్పతనాన్ని తెలియజేశారు. అనంతరం శివశంకర నంబూద్రి మాట్లాడుతూ తాను ఎస్వీ యూనివర్సిటీలో చదివానని, వేద విశ్వవిద్యాలయానికి రావడం గొప్ప విషయమని, సామవేదం గురించి మాట్లాడేందుకు అవకాశం కల్పించిన వెంకటేశ్వర స్వామి అనుగ్రహమేనని తెలియజేశారు. ఆచార్య రాణీ సదాశివమూర్తి మాట్లాడుతూ సామ శాఖను పరిరక్షించాలని అవసరం ఉన్నదని జైమినీ శాఖ గొప్పతనం గురించి తెలియజేశారు. అనంతరం 12 రాష్ట్రాల నుంచి విచ్చేసిన 9 మంది పత్ర సమర్పకులు వారి వారి పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుల సచివులు ఆచార్య రాధాగోవింద త్రిపాఠి, సంకాయ ప్రముఖులు గోలి సుబ్రహ్మణ్య శర్మ, సామవేద విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పిఆర్ఓ డాక్టర్ బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

**నగరి మేజర్ న్యూస్ :** నగరి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో నేటి (శుక్రవారం) నుంచి రోజువారీగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి భవానీశంకరి తెలిపారు. రెవిన్యూ మంత్రి ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనవలసినదిగా కోరారు. రెవెన్యూ, రీ సర్వేకు సంబందించిన సమస్యలన్నీ షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామాలకు చెందినవారు రెవిన్యూ సదస్సులందు అర్జీలు ఇవ్వవచ్చు. తహసీల్దార్‌లు, సర్వేయర్లు, గ్రామ అధికారులు వచ్చి హాజరై ప్రజల సమస్యలను పరిశీలిస్తారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని

# అశ్వవాహనంపై కల్కి అలంకరణలో పద్మావతి



**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన గురువారం రాత్రి అమ్మవారు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజనబృందాలు చెక్కభజనలు, కోలాటాలతో అమ్మవారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అశ్వం వేగంగా పరిగెత్తే అందమైన జంతువు. అందుకే ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా అభివర్ణిస్తున్నాయి. పరమాత్ముడైన హరి పట్టపురాణి అలమేలుమంగ అశ్వవాహన సేవను దర్శించిన భక్తులకు కలిదోషాలను తొలగిపోతాయని విశ్వాసం. వాహనసేవల్లో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈఓ జె.శ్యామలరావు, జేఈవో వీరబ్రహ్మం, టీటీడీ సివిఎస్వో శ్రీధర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్ పాల్గొన్నారు.

**పద్మావతి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ చైర్మన్ బి ఆర్.నాయుడు**





## తిరుమలలో టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయం ప్రారంభం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు గురువారం ప్రారంభించారు. ఇటీవలే చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చిన్నపాటి మరమ్మతులు చేయడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులకు పండితులు వేదాశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శాంతా రామ్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, హరీంద్రనాథ్, భాస్కర్, వీజీవో రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు తిరుపతి విమానాశ్రయం నుండి మొదటి అంతర్జాతీయ విమానం సింగపూర్‌నకు ప్రయాణం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మార్గ దర్శకత్వంలో విమానాశ్రయ సౌకర్యాలను పెంపొందించే లక్ష్యంతో, తిరుపతి విమానాశ్రయం నుండి మొదటి సారిగా అంతర్జాతీయ విమానం సింగపూర్‌కు నేడు ఉదయం బయలు దేరుతుందని శ్రీనివాస రావు మన్నే, విమానాశ్రయ డైరెక్టర్, తిరుపతి వారు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.

**విమాన వివరాలు:** విమానాశ్రయం: తిరుపతి (VOTP), **గమ్యస్థానం:** సింగపూర్ (WSSL), **ప్రయాణ తేదీ:** 06-12-2024, **బయలుదేరు సమయం:** 05:00 ఉదయం, **విమాన ఆపరేటర్:** ఎం/స్ లక్స్ ఏవియేషన్ సాన్ మారినో, **విమాన రకం:** GLEX, **కాల్ సైన్:** T7-RIC, **ప్రయాణీకులు:** 01, **సిబ్బంది:** 04, **ప్రయాణ ఉద్దేశ్యం:** ప్రైవేట్ ప్రయాణం.



## పీఎస్ఎల్‌వీ సి-59 ప్రయోగం విజయవంతం

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శ్రీహరికోట( షార్) కేంద్రం నుండి గురువారం సాయంత్రం 4:04 గంటలకు పి. యస్. ఎల్వి-సి- 59 ఇస్రో చేపట్టిన రాకెట్ ప్రయోగం విజయవంతం మైంది. ఈ రాకెట్ ప్రయోగం ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోభా-3లోని రెండు ఉపగ్రహాలను ఇస్రో కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం ద్వారా సూర్యుడు వాతావరణంలోని అత్యంత వేడి పొర అయిన సోలార్ కరోనాను అధ్యయనం చేయను న్నారు. ఈ ప్రయోగం చాలా విశిష్టమైన భారీ ఉపగ్రహం అన్నారు. ఈ విజయం ఇస్రోకి మరో సారి కీర్తి ప్రతిష్టలను తెచ్చి పెట్టింది. ఇస్రో చైర్మన్ సోమనాధన్, మాట్లాడుతూ ఈ ప్రయోగం మొత్తం 18 నిమిషాలు 40 సెకన్లుకు అంతరిక్షంలోకి విజయ వంతంగా నిలిపింద న్నారు. అంతే కాకుండా డిసెంబర్ నెల ఆఖిరిలోగ పి.యస్. ఎల్‌వి-సి-60 రాకెట్ ప్రయోగం ఉంటుందన్నారు. ఈ ప్రయేగానికి శ్రమించిన శాస్త్ర వేత్తలకు, ఉద్యోగస్తులకు , కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రయోగం విజయవంతం కావడంతో షార్ శాస్త్రవేత్తలు సంతోషానికి అవధులు లేవు.






# గోగర్భం డ్యాం వద్ద ప్రత్యేక పూజలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** గత కొన్ని రోజులుగా తిరుమలలో కురిసిన వర్షాలతో జలాశయాలు నిండు కుండను తలపిస్తున్నాయి. నీటి నిల్వలు పూర్తిస్థాయికి చేరుకోవడంతో గోగర్భం డ్యామ్ వద్ద గురువారం టీటీడీ ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొని పూజలు నిర్వహించి జలహారతి సమర్పించారు. అదనపు ఈఓ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవడంతో తిరుమలలోని గోగర్భం, ఆకాశగంగ, పాపవినాశనం డ్యామ్‌లు పూర్తిగా నిండాయని తెలిపారు. మరోసారి వర్షం పడితే కుమారధార, పసుపుధార డ్యామ్‌లు కూడా నిండిపోతాయని చెప్పారు. ప్రస్తుతం తిరుమలలో రోజుకు 50లక్షల గ్యాలన్ల నీటిని వినియోగమవుతోందని పేర్కొన్నారు. ప్రస్తుత నీటి నిల్వలు 300 రోజుల తాగునీటి అవసరాలకు సరిపోతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతారామ్, డిప్యూటీ ఈఓ లోకనాథం, వాటర్ వర్క్స్ ఈఈ సుధాకర్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు. గురువారం సాయంత్ర 4 గంటల సమయానికి జలాశయాల నీటిమట్టం వివరాలు ఇలా ఉన్నాయి.





**పాపవినాశనం డ్యామ్ :-** 697.05 మీ.
FRL:- 697.14 మీ,
నిల్వ సామర్థ్యం:- 5240.00 లక్షల గ్యాలన్లు,
ప్రస్తుత నిల్వ :- 5208.00 లక్షల గ్యాలన్లు.
**గోగర్భం డ్యామ్ :-** 2894.00 అడుగులు
FRL:- 2894.00 అడుగులు
నిల్వ సామర్థ్యం :- 2833.00 లక్షల గ్యాలన్లు.
ప్రస్తుత నిల్వ :- 2833.00 లక్షల గ్యాలన్లు.
**ఆకాశగంగ డ్యామ్ :-** 865.00 మీ
FRL :- 865.00 మీ.
నిల్వ సామర్థ్యం :- 685.00 లక్షల గ్యాలన్లు.
ప్రస్తుత నిల్వ :- 685.00 లక్షల గ్యాలన్లు.
**కుమారధార డ్యామ్ :-** 896.50 మీ.
FRL:- 898.24మీ.
నిల్వ సామర్థ్యం :- 4258.98 లక్షల గ్యాలన్లు.
ప్రస్తుత నిల్వ :- 3724.43 లక్షల గ్యాలన్లు.
**పసుపుధార డ్యామ్ :-** 896.50 మీ.
FRL:- 898.24మీ.
నిల్వ సామర్థ్యం :- 1287.51 లక్షల గ్యాలన్లు.
ప్రస్తుత నిల్వ :- 966.31 లక్షల గ్యాలన్లు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ఆర్టీసి అధికారులు మొండి వైఖరి విడనాడాలి



**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** ఆర్టీసి అధికారులు సిబ్బంది పట్ల మొండి వైఖరి విడనాడి వేధింపులు మాని సస్పెండ్ చేసిన సిబ్బందినపి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆద్వర్యంలో ఆందోళన చేశారు. గురువారం ఉదయం గూడూరు ఆర్టీసీ డిపో ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. డిపో మేనేజర్ మేనేజర్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సభ్యుల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని మానుకోవాలని, అక్రమ సస్పెండ్లను, రద్దు చేయాలని కోరారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యదర్శి డి శ్రీధర్, సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. డిఎం ఏకపక్షంగా న్యాయం చేస్తూ మరి కొంతమందిని ఉద్దేశపూరితంగా, అన్యాయంగా విధుల నుండి సస్పెండ్లు చేయడం జరిగిందని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, అప్పటివరకు ఆందోళన కార్యక్రమాలు ఆపేది లేదని, లేనియెడల జరగబోవు పరిణామాలకు డిపో మేనేజరు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో నాయకులు సిహెచ్ రాము, ఇ భాస్కర్, కె.కృష్ణయ్య, కెఎస్ సుబ్రహ్మణ్యం, జి.వి రమణయ్య డిఎస్ వాసులు, డిపి రావు, పి.కిరణ్, సిఐటియు.నాయకులు డి వెంకట్రామిరెడ్డి, బి.వి రమణయ్య, ఎస్.సురేష్, అడపాల ప్రసాద్, గుర్రం రమనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయ్య మృతికి పలువురు నివాళులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ఈదువారిపల్లి దళితవాడ చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన పాదిరికుప్పం దాము మేనమామ గూళురు కృష్ణయ్య ఆకస్మికంగా మరణించారు. వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్ తెలుగు రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు , మాజీ సర్పంచ్ పరందమనాయుడు , రుక్కు బాబు ,ప్రసాద్ ,మురగయ్య , చల్లయ్య , గోవిందరాజులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**కృష్ణయ్య మృతదేహానికి జనసేన నాయకుల నివాళులు:** మండలం గోపిశెట్టిపల్లి గ్రామపంచాయతీ గోపిశెట్టిపల్లి సిహెచ్ డబ్ల్యు చెందినఆకస్మిక మరణం చెందిన కృష్ణయ్య భౌతికకాయానికి.,నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యులు జనసేన జీడి నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న.,ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల ఉపాధ్యక్షులు ప్రసాద్, కార్వేటినగరం మండల సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## డిపిఓ సుధాకర్ రావు కు సన్మానం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సుధాకర్ రావుకు వెదురు కుప్పం ఈవోపీఆర్డి పురుషోత్తం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం డిపిఓ సుధాకర్ రావును కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిడివోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా వేనాటి మునిరెడ్డి 24 వ వర్ధంతి



**సూళ్లూరుపేట రూరల్ మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మరుపు రాని మహా నేత అభిమానుల గుండెల్లో స్థిర సాయిగా నిలిచి పోయిన తెలుగు దేశం పార్టీ మాజి ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు ప్రథమ శిష్యుడిగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మన్ననలు పొందిన అందరివాడు కీర్తి శేషులు వేనాటి మునిరెడ్డి 24వ వర్ధంతిని ఆయన కుమారులు వేనాటి సతీష్ రెడ్డి, సురేష్ రెడ్డి, అభిమానులు మధ్య ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సూళ్లూరుపేట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పేదలకు అన్నదానం కార్య గ్రామాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అభిమానములు , కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో వేగవంతంగా సభ్యత్వ నమోదు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం వేగవంతంగా నిర్వ హిస్తున్నారు. కార్వేటి నగరం మండలం.. కేశవ కుప్పం, ఎం ఎంవిలాసం. రెండు పంచాయతీల్లోపార్టీ సభ్యత్వ" నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం" "అధికార ప్రతినిధి" ఈశ్వర్ నేత.కిషోర్.బూత్ కమిటీఅధ్యక్షుడుచలం పాల్యం రమేష్ తదితరులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలసిన పిరమలై కళ్లర్ సంఘం రాష్ట్ర నాయకులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** పిరమలై కళ్లర్ కులం సర్టిఫికెట్ మంజూరు చేయాలని - పిరమలై కల్లర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ తేవర్ , ఎంబిసీ రాష్ట్ర అధ్యక్షుడు పూసల రవి, చిత్తూరు జిల్లా ఎంబిసి వైస్ ప్రెసిడెంట్ టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి శివ తేవర్, రాజా,తంగపండియన్ తేవర్ లు కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 సంవత్సరల నుంచి బీసీ కమిషన్ చైర్మన్ అన్ని జిల్లాల లో చేసిన సర్వే చేసిన పత్రాలను ముఖ్యమంత్రి కి చూపించి వివరించడం జరిగిందనీ తెలిపారు.పిరమలై కళ్లర్ అనే తమ కులం సంచార జాతులు లోనిదని ,ఇంటి దగ్గర తిను బండారాలని మురుకులు, పప్పిబ్బలను, మిఠాయి లు తయారు చేసుకుని సైకిల్లలో, టీవీఎస్ స్కూటర్ లో ఊరూరూ తిరుతూ వాటిని అమ్ముకుని జీవనం సాగిస్తున్నమని, తమ పిల్లలను పాఠశాలలో చదివిస్తున్నమని ,కానీ మాకు కులం ధ్రువీకరణ పత్రం లేనందున రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నుంచి అత్యంత వెనుకబడిన కులాలకు వచ్చే ఏటువంటి ఫలాలు మాకు అందడం లేదని , ప్రభుత్వ ఉద్యోగులు రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గర వారు వాపోయారు.ముఖ్యమంత్రి వెంటనే స్పందించి సిఎం కార్యదర్శి ప్రద్యుమ్నకి అర్జీ పేపర్లు అన్నీ ఇచ్చి వెంటనే వీరికి కులం సర్టిఫికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందనీ వారు ఆనందం వ్యక్తం చేశారు.

## 7న పేరెంట్స్, టీచర్స్ సమావేశం

వాకాడు మేజర్ న్యూస్ : రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వాకాడు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈ నెల 7 వ తేదీ విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు సమావేశం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ టి. ఎన్. జి రామానుజచార్యులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో రెండవ ఆదివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించేవాళ్ళమని , అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు మెగా సమావేశం నిర్వహిస్తోందని, ఈ సమావేశం ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 1 గంటవరకు జరగనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు హాజరుకావ్వాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించబడుతుందని పురుషులకు ట్యాగ్ అఫ్ వార్, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించ బడతాయని అనంతరం విద్యార్థుల యొక్క ప్రతిభను గురించి తల్లిదండ్రులకు తెలియపరచి అలాగే సంబంధిత క్లాస్ టీచర్లు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు గురించి చర్చిస్తారన్నారు.

## శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ లో తుఫాన్ నష్టాలు అంచనా

### - ఆర్డీవో భాను ప్రకాశ్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు రామాపురం పెద్ద చెరువుకు గండి బడి 118 ఎకరాలులో పంట నష్టం జరిగినట్లు శ్రీకాళహస్తి ఆర్టిఓ భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఐదు ఇల్లులు దెబ్బ తిన్నట్లు తెలిపారు. నీటి మునక వల్ల ఎక్కడైనా పంటలు దెబ్బతినుంటే వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. తుఫాన్ వర్షాలకు పంటలు ఇల్లు దెబ్బతినుంటే వాటికి తగిన పరిహారం



అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో పెద్దగా ఆస్తి నష్టాలు ఎక్కడ జరగలేదని పేర్కొన్నారు. వరి పంట ముంపుకు గురై ఉన్న నష్టం వాటిల్ల లేదని వ్యవసాయ శాఖ అధికారులు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిశీలిన చేసి డ్యామేజెస్ ఉంటే గుర్తిస్తారన్నారు. శ్రీకాళహస్తి మండలం పెద్ద రామాపురం చెరువు గండి పడటంతో దాని కింద ఉన్న 118 ఎకరాలు. దెబ్బతిన్నట్లు తెలిపారు. అలాగే ఏర్పేడు రేణిగుంట మండలాల్లో ఐదు ఇల్లు దెబ్బతిన్నట్లు తెలియజేశారు. వర్షాలకు ప్రాజెక్టులు చెరువులు పూర్తిస్థాయిలో నిండినట్లు తెలిపారు.

## అవినీతి తహశీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం తహసిల్దారు అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతూ దళితులను, పేదలను ఇబ్బందులకు గురి చేయడం పట్ల నిరసిస్తూ సిపిఐ ఎఎల్ జిల్లా నాయకులు కొత్తపల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో తహసిల్దారు కార్యాలయం ఎదుట గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వెదురుకుప్పం తహసిల్దారు మండలంలో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. దళితులకు అన్యాయం చేస్తూ ఆయన వర్గానికి కొమ్ము కాయడం విచిత్రంగా ఉందన్నారు. ప్రశ్నిస్తే జిల్లా స్థాయి అధికారి అండదండలు మెండుగా ఉన్నాయని బాధితులను తహసిల్దారు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. తాసిల్దారు కార్యాలయమునకు వచ్చే బాధితుల పట్ల తహసిల్దారు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. మండలంలో బోగస్ పట్టాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిపై దృష్టి సారించాల్సిన తాసిల్దారు చేతులెత్తేసారని ఆయన విమర్శించారు. తనకు అనుకూలంగా ఉన్నవారికి పనులు చేసి పెడుతున్నారని, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని, ఇటువంటి తహసిల్దారును బదిలీతో సరిపెట్టరాదని, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తహసిల్దారు బాధితుల పట్ల నిరంకుశ తత్వంతో వ్యవహరిస్తూ, రాజరికం మాటలు మాట్లాడుతున్నారని ఆయన దుయ్య పట్టారు.రిలే నిరాహార దీక్ష సుమారు మూడు ఇన్గంటల వరకు కొనసాగింది. రిలే నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో తహసిల్దారు కార్యాలయంలో ఉండిపోయారు. బయటకు వచ్చి సమాధానం చెప్పాలని సిపిఐ ఏఎల్ పట్టుబట్టింది. చివరకు తహసిల్దారు రమేష్ బాబు రిలే నిరాహార దీక్ష వద్దకు చేరుకుని సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సిపిఐ ఏఎల్ మండలంలో బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను తహసిల్దారు ఎదుట ఉంచారు. సమస్యలను పరిష్కరించని ఎడల జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరల రిలే నిరాహార దీక్షలకు పూనుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ ఎఎల్ నాయకులు కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, బాధితులు పాల్గొన్నారు.

